క్లుప్తంగా

నేడు ఉచిత వైద్యశిబిరం

సుభాష్‌నగర్: సూరారంలోని లూయిస్ బ్రెయిలీ భవనంలో ఆదివారం సీఎంఆర్ హాస్పిటల్ కండ్లకోయ శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. సంఘం అధ్యక్షుడు గోగులపాటి కృష్ణమోహన్ జన్మదినాన్ని నిర్వహించే ఈ వైద్య శిబిరం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగుతుందన్నారు. ఆయా కాలనీల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌గా రెహమాన్

సుభాష్‌నగర్: కుత్బుల్లాపూర్ మండల తహసీల్దార్‌గా రెహమాన్ నియమితులయ్యారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ సంజీవరావు బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నల్గొండ జిల్లా నుంచి సైదులు వచ్చారు. 24 గంటలు గడవక ముందే సైదులు పదోన్నతిపై బదిలీ అయ్యారు. దీంతో డిప్యూటీ తహసీల్దార్ వినయ్ కుమార్‌కు ఇన్‌ఛార్జ్ తహసీల్దార్‌గా బాధ్యతలు అప్పగించారు. తాజాగా రెహమాన్ కుత్బుల్లాపూర్ తహసీల్దార్‌గా నియమితులయ్యారు. ఆయన గతంలో ఉమ్మడి కుత్బుల్లాపూర్ మండలంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పని చేశారు.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రవణ్‌రెడ్డి

చింతల్: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు పార్టీ నాయకులు చర్యలు చేపట్టారు. శనివారం కుత్బుల్లాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రవణ్‌రెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడిగా బంటు నరేష్‌లకు బాధ్యతలు అప్పగించారు. కొంపల్లి మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా దేవి శివాజీ, కుత్బుల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడిగా బట్టు నూతన్ , నియోజకవర్గం ప్రధాన కార్యదర్శిగా బి.రాజేష్ గౌడ్, కార్యదర్శిగా రాజేష్ వర్మ నియామక పత్రాలు అందుకున్నారు.

కెనడా పార్లమెంట్ సభ్యుడిని కలిసిన జేఎస్‌టీ శాయి

సనత్‌నగర్: కెనడా పార్లమెంట్ సభ్యుడు, ఆ దేశ ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో ప్రభుత్వంలో కీలక సభ్యుడు పాల్ చియుంగ్‌ను ఖైరతాబాద్ సర్కిల్ ఆసరా కమిటీ ఉపాధ్యక్షుడు జేఎస్‌టీ శాయి దంపతులు శనివారం కలిశారు. 60 ఏళ్ల వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకున్న ఆ జంటను పాల్ అభినందించారు. ఈ సందర్భంగా కెనడా పార్లమెంట్ ప్రతినిధిగా గౌరవ ధ్రువీకరణ పత్రాన్ని ఆయన వారికి అందజేశారు.

పేదలను మభ్య పెట్టేందుకే 'గృహలక్ష్మి'



శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో మహా ధర్నాకు తరలివెళ్తున్న బీజేపీ శ్రేణులు

కుత్బుల్లాపూర్: డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులో బీఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేళ్లుగా నాన్చివేత ధోరణి అవలంభిస్తోందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ శనివారం బీజేపీ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహా ధర్నా కార్యక్రమానికి శ్రీశైలంగౌడ్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్రం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు నిధులు కేటాయిస్తే రాష్ట్ర ప్రభుత్వం వాటిని పక్క దారి పట్టించిందన్నారు. బీఆర్ఎస్‌ను బొంద పెడితేనే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు వస్తాయని, పేద ప్రజలను మళ్లీ మభ్యపెట్టేందుకే 'గృహలక్ష్మి' పథకాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు శిథిలావస్థకు చేరాయని, పూర్తయిన ఇళ్లను పేదలకు ఇవ్వడానికి ఇబ్బందులు ఏమిటో ఎమ్మెల్యే వివేకానంద్ చెప్పాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇళ్లను కేటాయించేంత వరకు తమ పోరాటం ఆగదని స్పష్టం చేశారు. బీజేపీ నాయకులు బుచ్చిరెడ్డి, నటరాజ్ గౌడ్, చండి శ్రీనివాస్, గరిగే శేఖర్ ముదిరాజ్, ఖావిగడ్డ రవి, పత్తి రఘుపతి, ఎర్వ వెంకట రమణ, మేకల సురేష్ రెడ్డి, మోతె శ్రీనివాస్ యాదవ్, సుశాంత్ గౌడ్, రాజిరెడ్డి, బిల్లా, సాయినాథ్ నేత, పున్నా రెడ్డి, కంది శ్రీరాములు, రాజేశ్వర్ రావు, అంగడి మల్లేష్, నర్సింగ రావు, దేవర రమేష్, అలివేలు, అరుణా రెడ్డి, సంగీతా పాత్ర, రేవతి రెడ్డి, పూలమ్మ, సాయిరామ్‌రెడ్డి, జూల సందీప్, సాయినాథ్ ఉన్నారు.

మత రాజకీయాలతో దేశంలో అశాంతి



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వివేకానంద్

రంగారెడ్డినగర్: బీజేపీ మత రాజకీయాలతో దేశంలో అశాంతి నెలకొందని ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. శనివారం క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలని కోరుతూ సూరారం చౌరస్తా నుంచి ఐడీపీఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని వారికి సంఘీభావం ప్రకటించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అవలంభిస్తున్న తీరు దారుణమని, మణిపూర్‌లో శాంతిని నెలకొల్పడంలో విఫలమైందన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సంఘాలు చర్చిలపై జరుగుతున్న దాడులను అడ్డుకోవాలని, క్రైస్తవుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, ఎస్‌ఐ శ్రీనివాస్

కూకట్‌పల్లి: 'సామాన్యులకు ప్రేమతో వైద్యం' నినాదంతో డాక్టర్ పి.సతీష్ కుమార్ కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, కేపీహెచ్‌బీ ఎస్‌ఐ శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వరి టెంపుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో పేదలకు మెరుగైన వైద్యం అందించడం అభినందనీయమన్నారు. పేదలకు ఉచితంగా క్యాంప్ ద్వారా వైద్య పరీక్షలు చేస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నందుకు నిర్వాహకులను అభినందించారు. హాస్పిటల్ ఎండీ డాక్టర్ పి. రాజేష్ మాట్లాడుతూ అతి తక్కువ ధరకే అత్యాధునికమైన పరికరాలతో ప్రముఖ వైద్యులచే మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో పీఆర్‌ఓ జయరాం, రాజు శ్రీధర్, రాజశేఖర్, డాక్టర్ విజయ, డాక్టర్ చంద్రిక, ప్రతాప్, అంజిబాబు, వెంకటరమణ, హరిబాబు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి



నిజాంపేట్: కార్పొరేట్ ఆస్పత్రులు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని నిజాంపేట్ కార్పొరేటర్ ఎల్లంబాయి జ్యోతి అన్నారు. శనివారం మాదాపూర్‌లోని చెందిన బెస్ట్ విజన్ ఐ హాస్పిటల్ సౌజన్యంతో భండారి లేఅవుట్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో భండారి లేఅవుట్ కమిటీ హాల్‌లో సీనియర్ సిటిజన్లకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కార్పొరేటర్ జ్యోతి మాట్లాడుతూ కళ్లు ఎంతో ముఖ్యమని, వాటిని ఆరోగ్యంగా ఉంచుకోవాలన్నారు. సంక్షేమ సంఘం అధ్యక్షుడు నర్సింహారెడ్డి మాట్లాడుతూ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చిందని, ఆదివారం శ్రీరాముని కుంట పార్కులో టూత్ డెంటల్ ఆస్పత్రి సౌజన్యంతో దంత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంక్షేమ సంఘం సభ్యులు కాంతారావు, నారాయణరావు, వెంకటనర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైకు అదుపుతప్పి.. యువకుడి దుర్మరణం



వినయ్(ఫైల్)

దుండిగల్: పుట్టిన రోజునే ఓ యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతిచెంది కుటుంబ సభ్యులకు పుట్టెడు దుఃఖాన్ని మిగిల్చాడు. పోలీసుల కథనం ప్రకారం..నిజామాబాద్ జిల్లా బోధన్ మండలం పెగడపల్లి గ్రామానికి చెందిన బొడ్డు సంజు కుమారుడు బొడ్డు వినయ్(19) మైసమ్మగూడలోని మల్లారెడ్డి కళాశాలలో బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నాడు. మిత్రులతో కలిసి బహదూర్‌పల్లిలోని గ్రీన్‌హిల్స్ కాలనీలో ఓ గదిని అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. కాగా శుక్రవారం వినయ్ పుట్టిన రోజు ఉండడంతో కూకట్‌పల్లికి చెందిన మిత్రుడు రంజిత్‌తో పాటు రూమ్‌మేట్స్ వసంత్, నంద కిశోర్‌లతో కలిసి జన్మదిన వేడుకలు చేసుకున్నారు. అనంతరం శనివారం తెల్లవారు జామున 3 గంటల సమయంలో టిఫిన్ తినేందుకు రంజిత్ బైక్‌పై వినయ్, మరో వాహనంపై వసంత్, నంద కిశోర్‌లు బహదూర్‌పల్లి నుంచి గండిమైసమ్మ చౌరస్తా వైపు వస్తున్నారు. ఈ క్రమంలో వేగంగా వస్తున్న బైక్ అదుపు తప్పడంతో టెక్ మహేంద్రా వద్ద బైక్ కింద పడిపోయింది. బైక్ నడుపుతున్న వినయ్‌కి తీవ్ర గాయాలు కాగా రంజిత్‌కు స్వల్ప గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా వినయ్ అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా పుట్టిన రోజు నాడే కొడుకు అనంత లోకాలకు వెళ్లడం..అప్పటి వరకు తమతో కలిసి జన్మదిన వేడుకలు చేసుకున్న స్నేహితుడు అదే రోజు మృతి చెందడంతో వారు విలపించిన తీరు స్థానికులను కలచి వేసింది.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

బాలానగర్: కూకట్‌పల్లి నియోజకవర్గం , ఇంద్రనగర్‌కు చెందిన యువకులు శనివారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

దుండిగల్: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ పద్ధతిని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం మేడ్చల్ జిల్లాలో ఉపాధ్యాయుల సంఘాల పోరాట కమిటీ(యూపీఎస్‌సీ) ఆధ్వర్యంలో గండిమైసమ్మలోని దుండిగల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు జయసింహారెడ్డి మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, పీఆర్‌సీ కమిటీ వేసి జులై నుంచి నూతన విధానం వర్తించేలా ఐఆర్ ప్రకటించాలన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులు, పెండింగ్ బిల్లులను 2004కు ముందే నియామక ప్రక్రియ పూర్తయిన ఉపాధ్యాయులకు ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, జిల్లా అధ్యక్షుడు బ్రహ్మ చారి, మల్కాజిగిరి అధ్యక్షుడు శ్రీనివాస్, యుఎస్‌పీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఏర్పాటు

కూకట్‌పల్లి: చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం, కూకట్‌పల్లి శాఖ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా సన్నిధి శ్రీహరి, కార్యదర్శిగా సన్నిధి వెంకటరమణ, కోశాధికారిగా శేషం శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా చూర్ణం శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా తిరునగరి జయసూరి, ఉపాధ్యక్షులుగా తిరుక్కోవళ్లూరి మురళీధర్, సరిత, సలహాదారులు టి నరేందర్, విద్యాసాగర్, కందనూరి భిక్షపతి, తిరునగరి నర్సింగ్‌రావు, తిరునగరి శ్రీనివాసులు, ప్రజా కార్యదర్శిగా అమ్మంగి శ్రీకాంత్, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తిరువాస్కూర్ రాజేష్, తిరునగరి లలిత, సంప్రదాయక కార్యదర్శి పాలమాకుల రమేష్, ఆడిటర్ శేషం పురుషోత్తం, యువజన కార్యదర్శి తిరుక్కోవళ్లూరి రాహుల్ తేజ, అలగిరి విజయశంకర్‌లను ఎన్నుకున్నారు.

రెండు బైక్‌లు ఢీకొని వ్యక్తి మృతి

జీడిమెట్ల: ఎదురెదురుగా రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ పవన్ కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లా, రామచంద్రాపురానికి చెందిన సతీష్‌కుమార్ వర్మ(35) సూరారం కృషి కాలనీలో ఉంటూ చింతల్‌లోని ఓ రేషన్ షాపులో అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. శనివారం ఉదయం అతను బైక్‌పై చింతల్ నుంచి సూరారం వెళ్తున్నాడు. కుత్బుల్లాపూర్ సిగ్నల్ వద్దకు రాగానే ఎదురుగా స్కూటీపై షాపూర్‌నుంచి బాలానగర్ వైపు వస్తున్న ముగ్గురు వ్యక్తులు సతీష్ బైక్‌ను ఢీ కొట్టారు. ఈ ఘటనలో సతీష్ తలకు తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సతీష్ సోదరుడు వెంకట నర్సింహరాజు ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రగతి యాత్ర @100 డేస్

ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టిన జనం....నిజాంపేటలో కోలాహలంగా వేడుకలు

(ADVT.SPL.)

కుత్బుల్లాపూర్ : నేను అది చేస్తాను.......ఇది చేస్తాను అంటూ ! కాకుండా నేను ఇది చేశాను అంటూ ....!! ప్రజల వద్దకు వెళ్లి వివరించే ముఖ్య ఉద్దేశ్యమే " ప్రగతి యాత్ర " అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్ అన్నారు. ప్రగతి యాత్ర చేపట్టి నేటికి 100 రోజులు పూర్తి అయిన సందర్భంలో శనివారం నియోజకవర్గం పరిధిలోని నిజాంపేట్ కార్పొరేషన్ 18వ వార్డు బాచుపల్లిలో పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ నీల గోపాల్‌రెడ్డి, స్థానిక కార్పోరేటర్ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానందకు ఘనస్వాగతం పలికి హారతులు పట్టారు. ఓపెన్ టాప్ జీప్‌పై వచ్చిన ఎమ్మెల్యేకు భారీ గజమాలను క్రేన్ సహాయంతో వేశారు. అనంతరం సుమారు రెండు కోట్ల 37 లక్షల నిధులతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

6000 కోట్లతో అభివృద్ధి పనులు....

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వివిధ మురికివాడలు, కాలనీలు, ప్రధాన రోడ్ల అభివృద్ధి మౌలిక వసతుల కోసం సుమారు 6000 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టుకోవడం జరిగిందని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వివరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో మంత్రి కేటీఆర్ సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధి పూర్తి చేసుకోవడం జరిగిందని రానున్న రోజుల్లో దశలవారీగా పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య లేకుండా చేశామని, నిరంతరం విద్యుత్ అందించే ప్రక్రియ చేపట్టామని, పేదబడుగు వర్గాలకు ఆసరా ఫింఛన్లు అందించడం జరిగిందని, రాబోయే రోజుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను కేటాయిస్తామని, గృహలక్ష్మి



గజమాలతో ఎమ్మెల్యే వివేకానంద్ గౌడ్‌ను సత్కరిస్తూ....

పథకం ద్వారా సొంత జాగా ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం సహాయం అందజేస్తుందని, దళిత బంధు నిరంతర ప్రక్రియ అని గుర్తు చేశారు.

హ్యాట్రిక్ విజయం ఖాయం...

నియోజకవర్గంలో తాను చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలే తన గెలుపుకు దోహదపడతాయని, తప్పకుండా హ్యాట్రిక్ విజయం సాధించి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు గిఫ్టుగా ఈ ప్రాంత ప్రజలు ఆశీర్వదిస్తారని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గడచిన నాలుగు నెలల కాలంలో ప్రగతియాత్ర ద్వారా తాను కాలనీలోకి మురికివాడ ప్రాంతాల్లో పర్యటిస్తున్న సందర్భంలో ప్రజల నుంచి వచ్చే రెస్పాన్స్ చూస్తుంటే తాను 100 రోజులు నడిచిన విషయమే మర్చిపోయానని గుర్తు చేశారు. తప్పకుండా తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తిరిగి అధికారంలోకి వస్తామని తెలిపారు.

విషం కక్కడమే ప్రతిపక్షాల పని....

బిఆర్ఎస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్న ప్రతి పక్షాలకు అధికారంలోకి వచ్చే ఛాన్సేలేదని ఎమ్మెల్యే వివేకానంద్‌గౌడ్ స్పష్టం చేశారు. ఎన్నో సంక్షేమ పథకాలను ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని కాంగ్రెస్, బిజెపి నాయకులు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న...కార్యకర్తలు



100 రోజుల ప్రగతియాత్ర మెమెంటో స్వీకరిస్తూ....



రంగారెడ్డి నగర్ డివిజన్‌లో ప్రజలతో మమేకమై....



నిజాంపేట్‌లో ఫోటోను బహూకరిస్తున్న ప్రజలు..



ప్రజల సమస్యలు వింటూ...



మహిళలతో మాట్లాడుతూ....



అమ్మా ! బాగున్నావా ...అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ...